

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 18 నవంబర్ 2023 | పేజీలు:10


## కస్రాయపల్లి చెక్ పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీలు



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 17 (మనం న్యూస్):** కస్రాయపల్లి చెక్ ఫోస్ట్ వద్ద ఎన్నికల అబ్జర్వర్ విజయ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీజ్ చేసిన మద్యం, డబ్బు వివరాలతో పాటు చెకింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. వాహనాల నమోదు రిజిస్టర్, పంచనామ పత్రాలు, చెక్పోస్ట్ సిబ్బంది వాహనాల రిజిస్టర్ పరిశీలించారు. వాహనాల తనిఖీల పరిశీలనలో ఎలాంటి అశ్రద్ధ నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఆయన వెంట జిల్లా మైనింగ్ అడిషనల్ డైరెక్టర్ వెంకటరమణ, స్టాటిక్ సర్వెంట్స్ టీం హెడ్ పైల జనార్దన్ రెడ్డి టీం సభ్యులు యాదిరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ లక్ష్మణ్, వీడియోగ్రాఫర్ సాయికుమార్ ఉన్నారు.

## ఎన్నికల విధుల్లో పోలీస్ సిబ్బంది ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలిః ఎస్పీ

**సూర్యాపేట, నవంబర్17(మనం న్యూస్):** ఎన్నికల విధుల్లో పోలీస్ సిబ్బంది ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారం ఎన్నికల విధుల్లో పోలీస్ సిబ్బంది కేటాయింపుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు తేది సమీపిస్తున్న వేళ సూర్యాపేట జిల్లాలో పోలీస్ బందోబస్తు నిర్వహణకు పోలీస్ సిబ్బంది వినియోగం, డిప్లొయ్మెంట్కు సంబంధించి జిల్లా పోలీస్ కార్యాలయం నందు అదనపు ఎస్పీ నాగేశ్వర్రావుతో కలిసి జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లకు అవగాహన కల్పించారు. ఎన్నికల తేది సమీపిస్తున్నందున అత్యంత ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని జిల్లాలో పోలీస్ సిబ్బంది కేటాయింపులు పక్కాగా చూసుకోవాలని నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ప్రతి మార్గంలో స్థానికంగా అవగాహన కలిగిన




పోలీస్ అధికారిని రూట్గైడ్గా ఉంచాలని కేంద్ర బలగాలను ఉచ్చితమైన నిర్దేశాలు చూపాలని అన్నారు. సిబ్బందిపై వత్తిడి లేకుండా కేటాయింపు ఉండాలని సూచించారు. అలాగే రూట్ మొబైల్ టీమ్కు అనుబందంగా వేగంగా స్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పని చేయాలన్నారు. జిల్లాకు పెద్ద మొత్తంలో కేంద్ర బలగాలు, ఇతర రాష్ట్ర పోలీసులు వస్తున్నారు. ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ నిర్వరామంగా పని చేయాలని సమయంను సర్దుబాటు చేసుకోవాలని కోరారు. పోలింగ్ బూత్ వద్ద నిర్వహించాల్సిన విధులు ఈవీఎంలు తీసుకరావడం తీసుకెళ్లడం అత్యంత ప్రధానమైనవి అన్నారు. పోలీస్ నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందిని మోటివేషన్ చేయాలని తెలిపారు. ఎస్ఐలు వేగంగా స్పందించి మానిటరింగ్ అధికారులు, నోడల్ అధికారులు నిచ్చితంగ పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ ఐటీ వ్యవస్థ లోపాలు లేకుండా పని చేయాలని సూచించారు. ఎలక్షన్ సెల్ ఎప్పటికప్పుడు ప్రక్రియను నమోదు చేయాలని స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది స్థానిక ఇంటలిజెన్స్ను సేకరించాలని అన్నారు. ప్రతి మండలానికి ఎస్ఐ ఆధ్వర్యంలో స్రైకింగ్ ఫోర్స్ పని చేస్తుందన్నారు. ఈసమావేశం నందు అదనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీ నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, అశోక్, శివశంకర్, బ్రహ్మమురారి, రామలింగారెడ్డి, వీరరాఘవలు, రామకృష్ణారెడ్డి, రాము, రవికుమార్, సీసీఎస్ ఎన్స్పెక్టర్ నాగార్జున, అర్మూడ్ రిజర్వ్ ఆర్ఐ నారాయణరాజు, కమ్యూనికేషన్ ఎస్ రాంబాబు సిబ్బంది ఉన్నారు.

## కౌటింగ్ రోజన లైవ్ కెమెరాల ఏర్పాటుఃజిల్లా కలెక్టర్

- 26నాటికి పూర్తి చేయాలి

**సూర్యాపేట, నవంబర్17(మనం న్యూస్):** కౌంటింగ్ రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు నియోజకవర్గాలకు కేటాయించిన కౌంటింగ్హాల్ లోపల, బయట అలాగే స్రాంగ్ రూమ్స్ బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు డిసెంబర్ 3న జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన చోట లైవ్ కెమెరాలు ఈనెల 25తేది నాటికి నాటికి పూర్తి చేయాలని వచ్చే ప్రజాప్రతినిధులు, పోలింగ్ ఎజెంట్లకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా లైవ్ కెమెరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నాలుగు కౌటింగ్ హాల్స్లో లోపల, బయట



లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కౌటింగ్ రోజున హాల్లో 14 టేబెల్స్, ఆర్ఓ టేబుల్ అలాగే ఏర్పాటు చేసి గ్యాలరీలో నాలుగు లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా నిర్దేశించిన రూట్ నందు, అన్ని స్రాంగ్ రూమ్స్ వద్ద బయట లైవ్ కెమెరాలు అమార్చాలని సూచించారు. ఈసమావేశంలో ఈ.డి.ఎం గఫ్ఫార్, ఎలక్షన్సెల్ డి.టి వేణు, ఎన్.ఆర్.ఎం ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పతి గెలుపు కోసం.......సతి ప్రచారం

- నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసిన వారికే పట్టం కట్టండి

**తుంగతుర్తి, నవంబర్17(మనం న్యూస్):** తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్కుమార్ను గెలిపించాలని ఆయన సతీమణి గాదరి కమల, జడ్పీ ఛైర్పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్రావుతో కలిసి శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ గాదరి కిశోర్కుమార్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళతో ముచ్చటిస్తూ టీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధి అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు వివరించారు. గతంలో అన్ని రంగాల్లో తుంగతుర్తి వెనుకబడి ఉండేదని ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ కిశోర్కుమార్ గెలిచిన తర్వాత వేలకోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీనేః రాంరెడ్డి దామోదర్రెడ్డి



**పెన్పహాడ్, నవంబర్17 (మనం న్యూస్):** ఎప్పటికి పేద ప్రజల పక్షాన నిలబడి పని చేసేది కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ పీ.సి.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యాపేట శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అనాజీపురం, దోసపహాడ్, నారాయణగౌడెం, నాగులపహాడ్, నాగులపాటి అన్నారం, అనంతారం, సింగరెడ్డిపాలెం గ్రామల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి గుర్తు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెపుతూ మోసం చేసిన బీఆర్ఎస్ పార్టని బొందపెట్టే సమయం రానే వచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం ప్రతి ఇంటికి 200యూనిట్ల వరకు విద్యుత్ దానితో పాటు ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల ఉచిత వైద్యం, రూ. 500కే గ్యాస్ సిలిండర్ గృహలక్ష్మి క్రింద రూ. 2500 ఆడపిల్ల పెల్లి అయితే రూ. లక్షతో పాటు తులం బంగారం, రేషన్ దుకాణంలో 9రకాల సరుకులు రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఆనంతరం దోసపహాడ్ అన్నారం గ్రామాల నుంచి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తూముల భుజంగరావు, కోటేశ్వర్రావు, నకిరేకంటి యోగి, మాజీ ఎంపీపీ మండలి పిచ్చయ్య, నారాయణ, ప్రవీణ్రెడ్డి, షేక్ జానీమియా, గజ్జల సైదిరెడ్డి, కరింగులా రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలోని 11వ వార్డులో SC కాలనీలో అరకొర పనులతో అవస్థలు



**కోదాడ,నవంబర్ 17(మనం న్యూస్):** పట్టణంలోని కొమరబండ11వ వార్డులో ముఖ్య మైన 11 సమస్యలపై 11వ వార్డుకి చెందిన యువశక్తి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రజా ఉద్యమ నాయకులు దాసరి జయసూర్య కరపత్రాన్ని ముద్రించారు. శుక్రవారం ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జయ సూర్య మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యంవచ్చి 77 సంవత్సరాలు దాటిన కనీసం స్మశానవాటిక లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు.కొమరబండ గ్రామాన్ని ఈ మధ్యకాలంలో కోదాడ మున్సిపాలిటీలో కలపడం జరిగింది.మున్సిపాలిటీలో కలిసి 11వార్డుగా ఏర్పడినప్పటికి నాయకులు వస్తున్నారే తప్ప అభివృద్ధి శూన్యం.వార్డులో ఉన్న సమస్య లు.1, వార్డులో నివాసం ఉంటున్న రైతుల భూములకు పట్టాలు ఇవ్వడం.2, తాగునీటి శాశ్వత పరిష్కారం చేయాడం.3, చెరువు నీరు పంట పొలాలకు వచ్చే కాలువను శాశ్వత మరమ్మతులు చేయడం పంట పొలాలకి నీటిని మళ్ళించడం.4, ప్రతి నిరుపేద కుటుంబాన్ని గుర్తించి వారికి పక్కా ఇల్లు కట్టించడం.5, కమిటీ హాల్ను నిర్మించడం.6, ఒకే గదితో ఇబ్బందిగా ఉన్న ప్రైమరీ స్కూలు నీ విశాలంగా నిర్మించడం.7, 11వార్డులో ఎస్సీలకు కేటాయించిన అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన భవన నిర్మాణం 11 వార్డ్ లోనే చేపట్టాలని.8, పర్యావరణ కాలుష్యానికి మరియు ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న రైస్ మిల్లుల్ని వెంటనే మూసివేయాలని.. ఇలా పలు రకాల సమస్యలు ఉన్న ఈ వార్డు ని దృష్టిలో ఉంచుకొని సమస్యలు పరిష్కరించిన వారికే రాజకీయపరంగా సపోర్ట్ చేస్తామని డిమాండ్ చేశారు.ఇక్కడ నాలుగు సార్లు వేనేపల్లి చంద్రరావు, రెండుసార్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఒకసారి ఉత్తమ్ పద్మావతి,ఒకసారి బోల్లం మల్లయ్య యాదవ్ గెలిచిన ఈ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న సామెతను నిరూపించినాయి అన్నారు... ఇప్పడికైన నాయకులు చొరవ తీసుకొని ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుచున్నాము.. ఇట్టి కార్యక్రమంలో మంద నాగేంద్రబాబు,దేవపగు జగన్,గుంజలూరి నాగేంద్రబాబు,నెమ్మది నాగరాజు,గుంజలూరి నాగేష్,సూరపల్లి శంబయ్య, చింతా ధనుమూర్తి,కోటేశ్వరరావు,సత్యబాబు,11వ వార్డు మహిళలు, అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాధరణ

- హుజూర్‌నగర్–కోదాడలో భారీ మెజార్టీతో గెలుస్తాం
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో బారీ చేరికలు

**హుజూర్‌నగర్,నవంబర్17,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు విశేష ప్రజాధరణ పెరుగుతుందని ఖచ్చితంగా 70పైగా సీట్లు సాధించి అధికారంలోకి వస్తామని ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ చామకూరి గురుపాధం, యూత్ నాయకులు చామకూరి మధు



అనుచరులు 400మందికి పైగా బీఆర్ఎస్‌ను వీడి శుక్రవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరినవారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను విబేదించి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారందరికి తగిన ప్రాధాన్యత ఇస్తానని తెలంగాణలో 100శాతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలకిచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. బూత్‌ల వారిగా బీఆర్ఎస్ అవినీతి అక్రమాలను ప్రజలోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కోతి సంపత్‌రెడ్డి, తేజవత్ రవినాయక్, గల్లా వెంకటేశ్వర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా నాగులచవితి పూజా వేడుకలు

- శివాలయం, నాగులయ్య దేవాలయానికి పోటెత్తిన భక్తులు



**హుజూర్‌నగర్,నవంబర్17,మనంన్యూస్:** పవిత్ర కార్తీకమాసంలో నాగులచవితి పండుగ సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయం, నాగమయ్య గుడి వద్ద భక్తులు తెల్లవారు జాము నుండే అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ముఖ్యంగా నాగయ్య దేవాలయంలో మహిళ భక్తులు దీపాలు వెల్లిగించి నాగమయ్య పుట్టలో గుడ్లుపాలు పోసి తమ భక్తిని చాటారు. దేవాలయాల ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండా రెడ్డి, ఆలయకమిటీ అధ్యక్షులు బెల్లంకొండ అమర్, ధర్మకర్తలు కౌన్సిలర్స్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కీత మల్లిఖార్జున్, అర్చకులు రెంటాల సతీష్‌శర్మ, సుబ్రమణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

**బూరుగడ్డలో....** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీనల్ల కట్టసంతాన కామేశ్వరి సమేత శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో నాగులచవితి సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హజరై పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చిమట చిన్నసైదులు, అర్చకులు రవింద్రాచార్యులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



**చింతలపాలెం,నవంబర్17,మనంన్యూస్:** బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేవూరు గ్రామంలో కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజల మధ్య ఉండి అభివృద్ధి చేసే వారినే గెలిపించుకోవాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో సాధం వెంకటేశ్వర్లు, కోటయ్య, మెండే వీరబాబు, రమణ, శ్రీను, నాగేశ్వర్‌రావు, నర్సింహ, వెంకటేశ్వర్లు, కొండలు, శంకర్, గోవర్ధన్, ఇమామ్‌సాబ్, నాగుల్‌మీరా, వెంకటరామయ్య, రామారావు, నరేష్, మధు, గోపి, నెట్టేం సత్యనారాయణ, వేణు, శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**పాలకీడు,నవంబర్17,మనంన్యూస్:** పాలకీడు మండలంలోని యల్లాపురం గ్రామంలో ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు శకుంతలదేవి, మోతీలాల్‌నాయక్, జితేందర్‌రెడ్డి, జానీపాషా, సతీష్, నర్సింహ, రాజు, సందీప్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మీని గెలిపించాలని విస్తృత ప్రచారం





**హుజూర్‌నగర్/గరిడేపల్లి,నవంబర్17,మనం న్యూస్:** నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు లక్ష్మీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసే పార్టీలు కావన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభలలోకి పార్టీ సీపీఎం పార్టీ అభ్యర్థులను పంపించాలన్నారు. డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారధులైన మల్లు లక్ష్మీని గెలపించాలని కోరారు. శాసన సభలో కమ్యూనిస్టులు లేకపోవడం మూలంగా కార్మికుల, ఉద్యోగ, నిరుద్యోగ యువతి కార్మికుల, యువకుల, విద్యార్థుల చేతి వత్తిదారుల దళిత, గిరిజన, మైనార్టీల సమస్యల చర్చకు రావడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు తురక వీరయ్య, శీలం సాంభయ్య, చింతకాయల పర్వతాలు, పంగ కృష్ణ, వెంకటీ, అక్కమ్మ, సుభద్ర, మిన్నమ్మ, సావిత్రి, మట్టమ్మ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో...** మండల పరిదిలోని పొనుగోడు గ్రామంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్, నందిపాటి మట్టయ్య, వెంకటప్పయ్య, సైదులు, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలన

- సాధారణ ఎన్నికల అధికారి కే బాలసుబ్రమణ్యం





**మునుగోడు నవంబర్ 17(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని పులిపలుపుల, కొరటికల్, గూడపూర్, గ్రామాలలో శుక్రవారం రోజున సాధారణ ఎన్నికల అధికారి కే బాలసుబ్రమణ్యం మండల అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఓటర్లకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో. తహశీల్దర్ నరేందర్, డిప్యూటీ తహశీల్దర్ నేలపట్ల నరేష్, ఎంపీడీవో ఆర్ భాస్కర్, లైసెన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఏపార్టీకి మద్దతు ప్రకటించలేదు: కొల్లు వెంకటేశ్వరరావు



**కోదాడ,నవంబర్ 17(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో సహ తెలంగాణ తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థాయి హోదా లేదా పోలిట్ బ్యూరోలో బాధ్యత కలిగిన ఒక్క నాయకుడు కూడా తెలంగాణ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో ఏపార్టీకి మద్దతు ప్రకటించలేదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన నాయకులు ఎవరూ ఎక్కడా ఏపార్టీకి మద్దతుగా ప్రచారంలో పాల్గొనటం లేదు అని అన్నారు. స్థానికంగా అక్కడక్కడ టీడీపీ పేరుతో,జెండాలతో కార్యకర్త లెవరైనా ఏపార్టీకైనా మద్దతు ప్రకటిస్తుంటే అది వారి ఆత్మప్రభోదానుసారమే కానీ ఇందులో పార్టీ అధిష్టానం ప్రమేయమేమి లేదని గమనించాలని అన్నారు. కోదాడలో జనసేన అభ్యర్థి టిడిపి జెండాలు ప్రచార వాహనాలకు కట్టుకొని ప్రచారం చేస్తున్నాడని చరవాణి ద్వారా కొల్లు వెంకటేశ్వరరావుని అడగగా మా పార్టీకి ఆయనకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## కోదాడ టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి మైకు నాగుల్ బీసీవై పార్టీలో చేరిక



**కోదాడ,నవంబర్ 17(మనం న్యూస్):** కోదాడ టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి మైకు నాగుల్ భారత చైతన్య యువజన పార్టీ చెరుకు గడ రైతు గుర్తు కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు.ఈ సందర్భంగా అబ్దుల్ మాలిక్ మాలిక్ మాట్లాడుతూ భారత చైతన్య యువజన పార్టీలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని ఈ చేరికలతో కోదాడ నియోజకవర్గంలో బీసీవై జెండా ఎగరవేయడం ఖాయం అని అన్నారు.బీసీవై జెండా ఎగిరిన మరుక్షణమే కోదాడ నియోజకవర్గం రూపురేఖలు మార్చేస్తానని ఆయన అన్నారు.వ్యవస్థ మారితేనే జీవితాలు బాగుపడతాయి దీనికి మన అందరి ప్రయత్నం అవసరమని మార్పు కోసం ముందడుగు వేసి బీసీవై పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో బిసివై నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన భారసా యువజన అధ్యక్షులు



**అడవిదేవులపల్లి, నవంబర్ 17, (మనం న్యూస్ ):** హైదరాబాద్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నివాసంలో అడవిదేవులపల్లి మండలానికి చెందిన మండల భారసా యువజన అధ్యక్షుడు కొర్ర అశోక్ నాయక్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి శుక్రవారం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారితోపాటు వివిధ గ్రామాల నుంచి మండల BRS పార్టీ ఉపాధ్యక్షులు నేనావత్ వాల్యా నాయక్, లాల్సింగ్ నాయక్,పాశం లక్ష్మయ్య, మద్రి రమేష్,గొడుగు గిరి, కుక్కడలా శ్రీను,రాజు,స్వామి నాయక్, రంగా నాయక్,మోహన్ నాయక్ తదితరులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరినారు.

## గడపగడపకి BRS ప్రచారం



**త్రిపురారం నవంబర్ 17 మనం న్యూస్:** త్రిపురారం మండలంలోని కుంకుడు చెట్టు తండా, పానుగోత్ తండా గ్రామాలలో గడప గడపకి ప్రచారం నిర్వహించిన నాగార్జున సాగర్ BRS పార్టీ అభ్యర్థి నోముల భగత్ గారి సతీమణి నోముల భవాని గారు గడప గడపకి ప్రచారంలో భాగంగా BRS ప్రభుత్వం సీఎం కెసిఆర్ గారితోనే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు.నాగార్జున సాగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి కొనసాగలి అంటే ప్రజల మధ్యలో ఉండే నాయకుడు మీ ఇంటి బిడ్డ బీ ఆర్ ఎస్ అభ్యర్థి నోముల భగత్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను నోముల భగత్ సతీమణి నోముల భవాని కోరారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పానుగోత్ రాందాస్ నాయక్, మండల అధ్యక్షురాలు మధ ధనలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు గోవింద్,సీనియర్ నాయకుడు పకీరా,ఉపసర్పంచ్ సురేష్,గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఝున్నీ,గ్రామ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ సర్కారే..

**-పరాయి ఎమ్మెల్యే మనకొద్దు**
**- మీలో ఒకరిలా ఉంటున్న నన్ను ఆశీర్వదించండి**
**- బీబీనగర్ మండలం ఎన్నికల ప్రచారంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**
**- పాల్గొన్న మాజీ జడ్పీచైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి**

**బీబీనగర్: నవంబర్16, (మనం న్యూస్):** రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, భువనగిరి నియోజకవర్గంలో పరాయి ఎమ్మెల్యే పాలనకు చరమగీతం పాడి, స్థానికంగా మీలో ఒకడిగా ఉంటూ, మన ప్రాంత ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆదర్శ నియోజకవర్గంగా భువనగిరిని తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జంపల్లి, గుర్రాలదండి, పెద్దపలుగుతండా, నీలతండా, రాముని గుండ్లతండా గ్రామ పంచాయతీల పరిధిలో మాజీ జడ్పీచైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రాంత అభివృద్ధిపై అవగాహన లేని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి ఎన్నుకుంటే మన ప్రాంతం మరింత వెనుకబడుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి ఏండ్లు గడుస్తున్నా కనీసం పక్కా గ్రామ పంచాయతీ భవనాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న మన నియోజకవర్గంలో గడిచిన పదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏ ఒక్క నూతన ప్రాజెక్టులను నెలకొల్పే దిశగా ఎమ్మెల్యే అడుగులు వేయకపోవడం దారుణమని విమర్శించారు. మన ప్రాంత సమస్యలు తెలిసిన వారిని ఎన్నుకుంటేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జంపల్లి ఎంపీటీసీ మూడావత్ వాణివీరు నాయక్, తదితర వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు కుంభం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, సందిగారి బస్వయ్య, సుర్వి వేణు గౌడ్, టంటం జహంగీర్, బండారి ఆగమయ్య గౌడ్, అచ్చయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సతిరెడ్డి, నాయకులు పంజాల అంజి గౌడ్, కడెం రాజేష్ బాబు, గడ్డం బాలకృష్ణ, గోపీ నాయక్, రాజెందర్ నాయక్, సతీష్ నాయక్, బెండ ప్రవీణ్, దేశం శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు, బానోతు గోపి నాయక్, రంగ గోపాల్, మందడి వెంకట్ రెడ్డి, జిట్ట అమరెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 17 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు కోరటికల్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలేరు ప్రజల ఆశాజ్యోతి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి వారిని మంత్రిగా చూడాలని ఆలేరు నియోజకవర్గ ప్రజల కోరిక అని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెండెం పురుషోత్తం, కోడిమాల యాదగిరి గౌడ్, వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, బీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఖమ్మంపాటి స్వామి గౌడ్, మహేశ్వరం మధుసూదన్, సీనియర్ నాయకులు చిన్నం యాదగిరి, వాకిటి సత్తిరెడ్డి, బస్వ రాములు, కుమ్మరికుంట్ల యాదగిరి, బూషి యాదగిరి, చిన్నం అయిలయ్య, చుంచు వీరస్వామి, అర్చనపల్లి నగేష్, జోగు స్వామి, ఊదరి నర్సింగరావు, సయ్యద్ నజీర్ , యూత్ నాయకులు ఎలిమినేటి పురుషోత్తం, చిన్నం మధు, చిన్నం హరీష్, గజ్జెల్లి వినయ్, బొంత విఘ్నేష్ పాల్గొన్నారు.

## సాయి బాబా ఆశ్రమం నందు అన్నదాన వితరణ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి



**త్రిపురారం నవంబర్ 17మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్ర ంలో ఉన్న సాయిబాబా ఆశ్రమం నందు అన్నదాన వితరణ కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతి రోజూ మధ్యాహ్నం అన్ని రకాల మాలలు వేసిన స్వాములు అన్నదాన వితరణ జరుగుతుందని నిర్వా హకులు సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి రాంబాబు గురుస్వామి లు తెలిపారు ఎవరైనా స్వాములకు అన్నదానం చేయాలి అనుకుంటే ఇచ్చట ఏర్పాటు చేయవచ్చు అన్నారు అదేవిధంగా పూజలు కూడా నిర్వహించ వచ్చు అన్నారు కార్యక్రమంలో పుల్లారావు యల్లయ్య స్వామి అనుముల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ కిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

**- గ్రామాలలో జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఇంటింటి ప్రచారం**



**చింతపల్లి నవంబర్ 17 (మనం న్యూస్):** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ కీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఎంపీపీ భవాని పవన్ కుమార్ మాట్లాడుతూ..... రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు ప్రజలందరు కృషి చేయాలి అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాచరిక పరిపాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పవలసిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేస్తే ...... కెసిఆర్ నమ్మించి మోసం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలలో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. నేనావత్ బాలునాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఓటర్లకు సూచించారు. ఎన్నికల్లో అందరూ బాధ్యతాయుతంగా హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దొంతం సంజీవరెడ్డి మాజీ జెడ్పిటిసి హరినాయక్, మాజీ అధ్యక్షులు అంగిరేకుల గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సింహారెడ్డి జంగయ్య సర్పంచ్. జిల్లా నాయకులు. భాస్కర్ పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు ఇంటింటికి ప్రచారం



**త్రిపురారం నవంబర్ 17 మనం న్యూస్:** ఈరోజు 269 వ బూత్ లో కాంగ్రెస్ పార్టీ తరుపున లిసాగర్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు జై వీర్ రెడ్డిలి కి మద్దతుగా త్రిపురారం గ్రామం లో 269 వ బూత్ లో ప్రతి గడపకు తిరిగుతూ జై వీర్ రెడ్డి గారి నినాదాలు చేస్తూ ప్రతి ఓటరుకు ఆరు గ్యారంటీలను ,కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ లను మరియు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉన్న పథకాలను తెలుపుతూ చేయి గుర్తుకు ఓటు వేసి లికుందూరు జైవీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కసిరెడ్డి నరేష్,త్రిపురారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.బి రవి ,పల్లెబోయిన రామలింగం ,మైసూర్ రెడ్డి ,చింటు ,వలసాని శంకర్, జంగిలి శివ ,పాండు,పవన్ మరియు ముఖ్యనాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 16 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది

**-కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన ఆర్యవైశ్యులు.**
**-ఆర్యవైశ్యులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తాం.**
**-దేశంలో అత్యధికంగా అప్పులు చేసింది కేసీఆర్:నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**కోదాడ,నవంబర్ 17(మనం న్యూస్):** దేశంలో అత్యధికంగా అప్పులు చేసి,రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం దోచుకు తిన్నదని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాకముందు సగటు మనిషి పై 20,000 ఉన్న అప్పు సీఎం కేసీఆర్ భవిష్యత్ తరాలను తాకటు పెట్టి ప్రతి మనిషి పై లక్ష రూపాయల వరకు అప్పు చేశారన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని వాసవి భవన్లో తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి. ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతు లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు,మేడిగడ్డ బ్యారేజీలు కళ్ళ ముందే కూలిపోతుంటే సీఎం కేసీఆర్ నాగార్జున సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు.కమిషన్ల కక్కుర్తితో నాసిరకంగా ప్రాజెక్టు పనులు నిర్మించడంతో నిర్మించిన మూడు సంవత్సరాలకే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయి కూలిపోవడానికి సిద్ధంగా ఉందన్నారు. కోదాడలో గతంలో ఎన్నడు లేని విధంగా దోపిడీలు దౌర్జన్యాలు,రౌడీయిజం, పోలీసులను ఉపయోగించి సామాన్యులపై కేసులు పెట్టి వేధించడంతోపాటు గంజాయి సప్లై చేస్తూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని విమర్శించారు. మరొక 16 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నదని అన్నారు.కోదాడలో కాంగ్రెస్ పార్టీ గెలవగానే ప్రశాంతమైన వాతావరణాన్ని తీసుకువస్తామన్నారు. ఆర్యవైశ్యులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు.ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్యవైశ్యులకు రాజకీయాల్లో స్థానిక సంస్థలతోపాటు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు.ఈ సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు, వంగవీటి రామారావు, గరినే కోటేశ్వరరావు,వెంపటి వెంకటేశ్వరరావు, ఇమ్మడి రమేష్,ఓరుగంటి కిట్టు, గరినే శ్రీధర్, పైడిమర్రి వెంకటనారాయణ, ఎర్నేని వెంకటరత్నం (బాబు) తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి:ఎమ్మెల్యే భాస్కరరావు



**వేములపల్లి నవంబర్ 17 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మొల్కపట్నం, సల్కునూర్, మంగాపురం గ్రామాల్లోఆయన పర్యటించి మాట్లాడా రు. గత పది ఏళ్లలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామము అభివృద్ధి చెందేందుకు తనవంతుగా కృషి చేశానన్నారు. మొల్కపట్నం గ్రామంలోరూ 25.08 కోట్లు, సల్కునూర్ లో రూ 18.9కోట్లు, మంగపురం లో రూ 6.33 కోట్లతో పాటుగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.మారు తనను గెలిపించినట్లయితే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచేందుకుకృషి చేస్తానన్నారు. కార్యక్రమంలోజడ్పీటీసీ ఇరుగు మంగమ్మ,మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,రైతు సంఘం జిల్లా నాయకుడు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గడ్డం స్పురధర్ రెడ్డి,సర్పంచులు అంకె పాకరాజు,సాయిని సైదులు,చిర్ర మల్లయ్య యాదవ్,దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి,ఎంపీటీసీలు గడ్డం రాములమ్మ, నంద్యాల శ్రీరామ్ రెడ్డి,నాయకులు పేరాల కృపాకర్ రావు,భారీ లింగయ్య,గడ్డం కృష్ణ,ప్రతాపరెడ్డి,పందుల జానకి రాములు, జరిపోతుల గిరిబాబు,దశరథ,ప్రవీణ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా సభను విజయవంతం చేయాలి

**– బిజెపి అభ్యర్థి మాదగిని శ్రీనివాస్ గౌడ్**



**నల్లగొండ– నవంబర్ 17(మనం న్యూస్)** శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండలో నిర్వహించే సభ లోకేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటున్నందున వేలాది మంది బిజెపి శ్రేణులు నియోజకవర్గ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని బిజెపి నల్లగొండ అభ్యర్థ మాదగాని శ్రీనివాస్ గౌడ్ కోరారు. శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కేసీఆర్ నియంత పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేయడానికి తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పోరాటం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ,టిఆర్ఎస్, టిడిపి, లకు అవకాశాలు ఇచ్చినందున ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు .కెసిఆర్ పాలన అంతా అవినీతి మయమేమని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ప్రధానమంత్రి మోడీతో కేసీఆర్ సఖ్యతగా లేనందున రాష్ట్రానికి రావాల్సిన అనేక పథకాలు రాలేదు అన్నారు .గృహ నిర్మాణాలు. ఆయుష్మాన్ భవ వంటివి పథకాలు రాలేదన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు వస్తాయన్నారు. అపర చాణిక్యుడు అమిత్ షా నల్లగొండ సభలో పాల్గొంటున్నందున నల్గొండలో బిజెపి విజయం ఖాయమన్నారు .కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసి నియోజకవర్గాన్ని కి ఏమీ చేయలేదన్నారు. ఒకసారి నల్గొండ నుండి ఓడిపోతే భువనగిరి పారిపోయిన వెంకటరెడ్డి ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ నల్లగొండలో పోటీ చేస్తున్నారని విమర్శించారు. డబ్బుల కట్టలు తీసుకొచ్చి బిజెపి నాయకులను పశువులను. కొన్నట్లు కొంటున్నాడని ఆరోపించారు. భూపాల్ రెడ్డిని గెలిపిస్తే నల్లగొండ ను దత్తత తీసుకుంటామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి మోసం చేశారని, కేసీఆర్ ఇచ్చిన హామీలు దళిత బంధు బీసీ బందు దళితులకు మూడు ఎకరాల భూమి దళితులకు సీఎం పదవి వంటిహామీలు నెరవేర్చలేదన్నారు. కోమటిరెడ్డి డబ్బు సంచుల. భూపాల్ రెడ్డి అధికార అహంకారంతో వస్తున్నారని వారిద్దరూ స్థానికులు కాదని వారిద్దరిని ఈసారి ఓడించాలన్నారు. బిజెపి గెలిస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చినందున బీసీలంతా బిజెపి వైపు ఉన్నారన్నారు. 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ కు ప్రధానమంత్రి మోడీ సంఘీభావం తెలిపి త్వరలో వర్గీకరణ చట్టం తీసుకురానున్నారని దళిత సోదరు లంతా తమను ఆదరించాలన్నారు. నల్లగొండలో బిజెపి గెలిచి కిషన్ రెడ్డి కి కానుకగా ఇస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు నూకల నరసింహారెడ్డి .బండారు ప్రసాద్. వీరెల్లి శేఖర్ సాంబయ్య. చింత ముత్యాలరావు. నిమ్మల రాజశేఖర్ రెడ్డి .అయిత రాజు సిద్ధూ. పోతేతపాక లక్ష్మీనారాయణ .ముని కుమార్ కాశమ్మ లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి: సాధినేని శ్రీనివాస్



**వేములపల్లి నవంబర్ 17( మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రభుత్వం వల్ల ఎలాంటి అభివృద్ధి జరగలేదని భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి సాదినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతూ కుటుంబ పాలనతో అవినీతి కుంభకోణాల పాలన సాగిస్తున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలకు ఒక మంచి అవకాశం వచ్చిందన్నారు.అవినీతి లేని నరేంద్ర మోడీ నాయకత్వం చాలా అవసరం కాబట్టి కమలం కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్, మండల అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, పల్నాటి వెంకటరెడ్డి, బంటు సైదులు, వెంకన్న, భరత్, నాగిరెడ్డి, సురేష్, అంజయ్య, భాగ్యమ్మ, నాగేంద్రమ్మ, మహేష్, నరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కొండమడుగు గ్రామ బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి రాంరెడ్డి



**బీబీనగర్: నవంబర్17, (మనం న్యూస్):** మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి రాంరెడ్డి శుక్రవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుంభం గెలుపుకై తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు, మాజీ సర్పంచ్ సూర్వి వేణు గౌడ్, ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పంజల ఆంజనేయులు గౌడ్, సిపిఎం డివిజన్ నాయకులు ఎరుకల బిక్షపతి గౌడ్, చీర నగేష్, శివగళ్ళ పాండు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మోటే వీరేశ్, మాజీ వార్డు సభ్యుడు, దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్, సీనియర్ నాయకులు చంద్రగని బాలకృష్ణ, చంద్రగాని కొండల్, బండమీది శ్రీరామ్, ఎండి అఫ్రోజ్, అలి, అరిగె శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## పల్లె పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 17 (మనం న్యూస్):** పల్లెపహాడ్ గ్రామంలో కొత్తపెల్లి కృష్ణ బిఆర్ఎస్ లో చేర్చడం వల్ల తను మానసికంగా ఉండలేక, ఇమడలేక సొంతగూటికి శుక్రవారం పల్లెపహాడ్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల కో ఆప్షన్ ఎండి యూసుఫ్, మాజీ సర్పంచ్ పోరండ్ల లింగయ్య, పాల సంఘం చైర్మన్ పోకల బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగిరి యాదగిరి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై నడుము బిగించడం హర్షించదగ్గ విషయమని, రానున్న కాలంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి నాయకులు జానారెడ్డి సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**త్రిపురారం నవంబర్ 17 మనం న్యూస్:**కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉన్నవారే పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంపాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచి ,వార్డు మెంబరు, బిజెపి యూత్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ 8 కుటుంబాలు గ్రామపార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈసందర్భంగా ఆయన వారికి కండవలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు, ప్రతి ఒక్కరు గమనించండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నారు. కెసిఆర్ చెప్పే మాటలు ఎవరూ నమ్మట్లే రు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, భాస్కర్ నాయక్, సంయుక్త కార్యదర్శి అల్లంపల్లి జానయ్య, ప్రధాన కార్యదర్శి సలికంటి బాలకృష్ణ, ఎంపిటిసి రమణారెడ్డి, జానపాటి నరసింహ, అశోకు, పనస సుందరయ్య, మారయ్య, అశోకు, ఏసు, వెంకన్న, ప్రసాదు, వెంకన్న, రామకృష్ణ, నాగలి నరసింహ, రవి,చేరిన వారు సుధాకర్ రెడ్డి, నాగెల్లి శ్రీనివాస్, శేఖర్, నాగరాజు, సుందరయ్య, సయ్యద్, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు అక్షర స్కూల్ విద్యార్థిని ఎంపిక



**నల్గొండ నవంబర్ 16 (మనం న్యూస్)** నల్లగొండ పట్టణంలోని అక్షర స్కూల్ విద్యార్దిని దుప్పలపల్లి ధృవిక రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పోలోజు నాగేందర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలోజు నాగేందర్ విద్యార్దిని ధృవికను శుక్రవారం పాఠశాలలో అభినందించి మాట్లాడారు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఎంపిక పోటీలలో పాల్గొన్న ధృవిక అండర్ 14 రాష్ట్ర స్థాయి బాలికల విభాగం లో అత్యున్నత ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారని పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్య తో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలలో కూడా విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో తెలంగాణ జట్టు విజయంలో తమ విద్యార్దిని అత్యంత ప్రతిభ కనబరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడల కోసం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్న అక్షర విద్యా సంస్థల తరపున భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను క్రీడాకారులు గా తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ కక్కిరేణి లక్ష్మినారాయణ, ప్రిన్సిపాల్ పోలోజు అనూష, పీఈటీ గిరిజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్,బిజెపి పార్టీలు రెండూ ఒక్కటే

### -మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**కేతేపల్లి, నవంబర్ 17,(మనం న్యూస్):** కేతేపల్లి మండల కేంద్రంలో శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్డు షో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం.ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ... నల్గొండ జిల్లాలో మొట్ట మొదటగా గెలిచే సీటు నకిరేకల్ అని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్ట పడి గెలిపిస్తే 20 కోట్లకు అమ్ముడుపోయిడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి.బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఒక్కటే,కుటుంబ పాలన నుంచి విముక్తి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరాను.మీరు 15 రోజులు కష్టపడండి,వచ్చే 5 సంవత్సరాలు మీకు సేవా చేస్తాను అని అన్నారు. కేసిఆర్ చెప్పే మాయ మాటలకు మోసపోకండి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 80 నుండి 90 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్క ఇంటికి తెలియజేసి,హస్తం గుర్తుకు ఓటు వేసి,గెలిపించవలిసిందిగాకోరారు.అనంతరం వీరేశం మాట్లాడుతూ... నల్గొండ జిల్లా ప్రజల ఆశాకిరణం రాజగోపాల్ రెడ్డి అని, రాజన్న రాకతో బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు ఓటమి ఖాయం ఖరారు అయింది అని అన్నారు.కోమటిరెడ్డి బ్రదర్స్ త్యాగ ఫలితం వలనే మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణ యిచ్చిన కాంగ్రెసు పార్టీ రుణం తీర్చుకునే సమయం వచ్చింది. 30 నాడు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి, భారి మెజారిటీతో గెలిపించవాలసిందిగా మనవి చేశారు.

# నన్ను గెలిపించండి:రంగన్న




**దామరచర్ల నవంబర్ 17 (మనం న్యూస్ ):** నిస్వార్థ ప్రజా సేవకుడినైనా తనకు ఓటువేసి గెలిపిస్తే అసెంబ్లీ లో ప్రజా సమస్యలను లెవనెత్తే గొంతుకను అవుతానని మిర్యాలగూడ సీపీఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. దామరచర్ల మండలం లోని కొత్త పేటతండా, గోన్యా తండా ,దూద్యా తండా ,పెద్ద తండా,కె జె ఆర్ కాలనీ,కేతవత్ తండా ,దిలావర్ పూర్, తూర్పు తండా ,కల్లేపల్లి ,గాంధీ నగర్ ,నర్సాపురం, రాజగట్టు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి ఘన స్వాగతం పలికారు.కార్యకర్తలు, అభిమానులు పూలదండలతో సన్మానించి అభినందనలు తెలిపారు. మహిళలు మంగళ హారతులు పడుతూ విజయ తిలకందిద్దారు.ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పూజారి ,దేవుడు లేని గుడి కమ్యూ నిస్ట్ ఎమ్మెల్యే లేని అసెంబ్లీ ఒకటేనని చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే అసెంబ్లీలో కమ్యూ నిస్ట్ ఎమ్మెల్యే ఉండాల్సిందే నని చెప్పారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నయా నవాబు మాదిరిగా దొరల గడీల పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో లేని అధికార పార్టీ ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన సమయంలో ఎంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. దాన ధర్మాల ముసుగులో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిజ స్వరూపం ఈ ఎన్నికల్లో బట్టబయలైందన్నారు. సొంత పార్టీ టికెట్ కేటాయించక ముందే నామినేషన్ వేసి తన అధికార దాహాన్ని ప్రదర్శించాడని విమర్శించారు. తాను కౌన్సిలర్ గా గెలిచిన వార్డునే చక్కదిద్దుకోలేని ఆయన నియోజకవర్గ మొత్తాన్ని ఏ మేరకు ఉద్ధరిస్తాడో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. మున్సిపాలిటీలో ప్రజా సమస్యల కోసం పోరాటం చేయలేకపోయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అసెంబ్లీలో ప్రజల కోసం ఏం మాట్లాడుతాడని అన్నారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కు తాను కూడా పోరాటం చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులు దందాలు చేసి మిర్యాలగూడను దోచుకోవడానికే ఓట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలని కోరారు. నీతి నిజాయితీగా పార్టీలకు అతీతంగా చట్టసభల్లో ప్రజా సమస్యలను ప్రస్తావించే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్ ,సిపిఎం సియర్ నాయకులు పాపా నాయక్ , ఎర్రా నాయక్ ,మండల కార్యదర్శి వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకే మా మద్దతు

### - ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియోద్దీన్



**నల్గొండ నవంబర్ 16( మనం న్యూస్):** అధిష్టానం ఆదేశాల మేరకు తాము జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతూ వారి విజయం కోసం ముమ్మర ప్రచారం చేస్తామని, ఏఐ ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రజియోద్దీన్ తెలిపారు. శుక్రవారం జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి లతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మైనార్టీలకు కేసీఆర్ ప్రభుత్వం లోనే సంక్షేమ అభివృద్ధి పద కాలు అందుతున్నాయని, కుల మత ప్రాంత వర్గ విభేతాలకతీతంగా కేసీఆర్ పాలన సాగుతుందని మైనార్టీల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని భావించి తాము బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపామన్నారు నల్లగొండకు ఏమీ చేయని కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నాలుగు సార్లు గెలిపించారని, గత రెండు సంవత్సరాలుగా నల్లగొండలో పూర్తిగా అభివృద్ధి చేస్తున్న కంచర్లను కూడా గెలిపించాలని అన్నారు .25 సంవత్సరాల నల్లగొండ చరిత్రలో ప్రస్తుత రెండు సంవత్సరాలు మాత్రమే అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం దేశంలోనే మొదటి వరుసలో ఉందని కెసిఆర్ పాలన అద్భుతంగా ఉందని అందుకే తాము టిఆర్ఎస్‌కు మద్దతిస్తున్నా మన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే ముస్లింలకు అన్ని పథకాలు అందుతున్నాయని రంజాన్ తోఫా ,షాది ముబారక్, గురుకుల పాఠశాలలు, వంటివి కేసిఆర్ ప్రభుత్వంలోనే కొనసాగుతున్నాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే మైనార్టీలకు రక్షణ ,స్వేచ్ఛ, ఉన్నాయన్నారు ఏఐఎంఐఎం తనకు మద్దతు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ రేపటినుండి ప్రచారంలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు చెకిలం అనిల్ కుమార్. మార్కెట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్.జాఫర్. జమాల్ ఖాద్రి . రిజ్వాన్. నిరంజన్ వల్లి .భువనగిరి దేవేందర్ .రావుల శ్రీనివాసరెడ్డి ఫరిరిదోద్దిన్ ఇతర ఏఐఎంఐ ఏం .నాయకులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 33వ వార్డులో కుంభం గెలుపు కోసం కాంగ్రెస్ ప్రచారం

**భువనగిరి, నవంబర్ 17(మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం మున్సిపాలిటీలోని 33వ వార్డు విద్యానగర్, కిసాన్ నగర్, తారక రామారావు నగర్, ఏరియాలో కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాల ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఓటర్లకు కాంగ్రెస్ పథకాలను వివరించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ



సందర్భంగా పెంట ప్రవీణ్, వాసం జీవన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేదల, మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తదుపరి పేద వర్గాల ప్రజలకు 500 కే గ్యాస్, అర్హులైన మహిళలకు 3వేలు రూపాయల పెన్షన్, ఆసరా పెన్షన్లు, 4వేలు రూపాయలను కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలు నగదు తో పాటు తులం బంగారం అందజేయనున్నట్లు తెలిపారు. బిజెపి టిఆర్ఎస్ నాయకుల మాటలకు మోసపోకుండా ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఈనెల 30న జరిగే భువనగిరి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాణిక్యమ్మ, పులిగం రాజేందర్, గంగాల శివ, మహేష్, నరసింహ చారి, సాయి, కిరణ్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల శ్రీలత రెడ్డి ఎన్నికల ప్రచారం



**హుజూర్ నగర్,నవంబర్17,మనంన్యూస్:**హుజూర్ నగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల శ్రీలత రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,ప్రధాని మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు.చల్ల శ్రీలత ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లోని ప్రజలు స్వచ్ఛందగా కదులుతున్నారు. గరిడేపల్లి మండలంలోని కితవారిగూడెం,కొత్తగూడెం,రంగాపురం, రేగులగడ్డ తండా, తాళ్ళ మల్కాపురం గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల శ్రీలత రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ పదేండ్ల కాలంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు.కొత్త రేషన్ కార్డు ముద్రించడానికి పదిరూపాయలు ఖర్చువుతుంది.పది రూపాయలు పెట్టీ కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని కెసీఆర్ సన్న బియ్యం ఇస్తా అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.పెన్షన్ల కోసం తీసుకున్న దరఖాస్తులను బుట్ట దాఖలు చేశారు.గ్రామాల్లో వందల మంది పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు.కానీ కెసీఆర్ ఒక్క పెన్షన్ ఇవ్వని దుర్మార్గుడని విమర్శించారు. కేంద్రంలోని మోడీ పేదలకు ఉచితంగా బియ్యం ఇస్తుంటే..రాష్ట్రంలో మోడీ ఫోటో కూడా ముద్రించలేని దుస్థితిలో కెసీఆర్ పాలన చేస్తున్నారు.పేదలకు మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లోని ప్రజలకు అందాలంటే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని తెలిపారు.ఎన్నికల్లో మోడీని బలపరుస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి హుజూర్ నగర్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వర్లు,బిజెపి మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య,ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు అంబళ్ల నరేష్,మండల ప్రధాన కార్యదర్శి జనిగల శ్రీనివాస్ గౌడ్, జనసేనా మండల అధ్యక్షులు రమేష్,బిజెపి నాయకులు నర్సింగ్ వెంకన్న,కొత్త రమేష్,మండవ సత్యం,కుక్కడపు వెంకటేశ్వర్లు, చిరంజీవి,బోల్లేపల్లి శ్రీనివాస్ తదితులు పాల్గొన్నారు.

# రోడ్ షోలో పాల్గొననున్న ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ ఈటెల రాజేందర్

**– భువనగిరిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను: భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి**






**భువనగిరి, నవంబర్ 17 (మనం న్యూస్):** దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వచ్చే ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ ప్రజలంతా బిజెపినీ భారీ మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే మరియు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బిజెపి స్టార్ క్యాంపెనర్ ఈటెల రాజేందర్ భువనగిరి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా భువనగిరి పట్టణంలో బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి నేడు భారీ రోడ్ షో ఉంటుందని తెలిపారు. శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు, జిల్లా ఎన్నికల ఇన్చార్జి సోము వీర్రాజుతో కలిసి భువనగిరి పట్టణంలోని సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్ ఆవరణలో హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి నియోజకర్గం లోని వలిగొండ మండల కేంద్రానికి తెలంగాణ బిజెపి స్టార్ క్యాంపెయినర్ ఈటెల రాజేందర్ వస్తున్నట్లు తెలిపారు. ఈ రోడ్ షో లో బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తనను భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే 18 నెలలలో భువనగిరిలో ఐటీ పరిశ్రమ ఏర్పాటు చేసి 30వేల ఉద్యోగాల రూపకల్పన చేస్తానని, మూసి నది ప్రక్షాళన చేస్తానని, సొంత నిధులతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని, వలిగొండ ను హెచ్ ఎం డి ఏ పరిధిలో కి చేర్చి అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగింది. తనను భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే భువనగిరిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. భువనగిరి నియోజక వర్గం అభివృద్ధికి నోచుకోక పోవడానికి కారణం పైల్ల శేఖర్ రెడ్డి అసమర్ధతే కారణం అని అన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అమ్ముడు పోయే పార్టీ అని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా అది బి ఆర్ ఎస్ అకౌంట్ లోకె వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, భాను ప్రకాష్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ గెలవాలి: బీర్ల అరుంధతి



**యాదగిరిగుట్ట, నవంబర్ 17 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీర్ల ఐలయ్య కూతురు బీర్ల అరుంధతి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్టలో ప్రతి గడపగడపకు ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య కూతురు అరుంధతి గడపగడప ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్ట ప్రజల కష్టాలు తీరాలంటే బీర్ల ఐలయ్యను గెలిపించాలని అన్నారు. అరుంధతికి మహిళలు యువతులు నుండి ఆదరణ లభించింది. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను గెలిపించాలని గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, మాజీ వార్డు సభ్యులు కాటబత్తిని ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వందలకోట్లతో యాదగిరిగుట్ట అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు స్థానికులకు ఉపాధి కలుగుతుందని అందరు భావించారని ఇదేం జరగలేదని స్థానికులు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని, 300 ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వ్యాపారస్తులు రోడ్డున పడ్డారని వ్యాపారాలు లేక వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యే ఉండి కూడా ఏమి చేయలేని పరిస్థితిని ఏర్పడిందని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ బీసీ కి అవకాశం కల్పించిందని బీసీ నాయకుడు అయిన బీర్ల ఐలయ్య తన సొంత ఖర్చులతో పేద మధ్యతరగతి కుటుంబంకులను స్వచ్ఛంద సంస్థల ద్వారా ఫిల్టర్ వాటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కరోనా సమయంలో సైతం ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారని ఏ ఆపది వచ్చిన బీర్ల ఐలయ్య మీకు నేను అండగా ఉంటానని ముందుకు రావడంతో ప్రజల ఆదరణ పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి, కౌన్సిలర్ ముచ్చర్ల మల్లేష్ యాదవ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, నువ్వుల రమేష్, గుండ్లపల్లి నరసింహా గౌడ్, శేఖర్, అరగుంట్ల శేఖర్, గుండ్లపల్లి రాము, గుండ్లపల్లి వాణి గుండు జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళారుల రాజ్యం వద్దు

**– 55 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం**

**– పదేండ్ల లోనే బీఆర్ఎస్ హయాంలో ఊహించని అభివృద్ధి**

**భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



**బీబీనగర్: నవంబర్17, (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ దళారి రాజ్యం వస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకిర్యాల, పడమటి సోమారం, మక్తానంతారం గ్రామాలలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాకముందు దళారీల రాజ్యం ఏలేవారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అధికారం కట్టబెడితే గతంలో ఎరువులు, విత్తనాలు, కరెంటు కోసం ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుల అసత్య ప్రచారాలను నమ్మితే నట్టేట ముంచుతారని ఎద్దేవా చేశారు. తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వాదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, సర్పంచులు తలబోయిన గణేష్ యాదవ్, అరిగె సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు గాదె కవిత నరేందర్రెడ్డి, ఆకుల ప్రభాకర్, మన్నె బాలరాజ్, చింతల లక్ష్మీనారాయణ, జాన మల్లేష్, కొండూరు వెంకటేష్గౌడ్, ఆల్వ మోహన్ రెడ్డి, ఆల్వ బలవంత్ రెడ్డి, తలబోయిన జంగయ్య యాదవ్, వాకిటి బస్వారెడ్డి, తలబోయిన నిఖిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి తనయుడి ప్రచారం



**చిట్యాల, నవంబర్ 17(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణంలోని నాలుగో వార్డులో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య తనయుడు, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చిరుమర్తి లింగయ్య కు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డులో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే కలిగే లబ్ధి గురించి వివరిస్తూ ప్రచార కరపత్రాలను అందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, వార్డు కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, మైనార్టీ నాయకుడు ఎండి షకూర్, వార్డు కమిటీ సభ్యులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన



**నల్గొండ నవంబర్ 16 (మనం న్యూస్)** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, (అటానమస్) నల్గొండలో కళాశాల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా కళాశాల గ్రంథాలయంలో ఉన్నటువంటి వివిధ రకాలైన పుస్తకాలు కాంపిటీటివ్ ఎగ్జామ్స్, జనరల్ నాలెడ్జ్, చరిత్ర, డిగ్రీ పుస్తకాలు, సాహిత్య రంగానికి చెందిన మరియు అన్ని రకాలైన మ్యాగజైన్స్, జర్నల్స్ మరియు ఉర్దూ సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచడం జరిగింది. కళాశాలలో విద్యనభ్యస్తున్న 2300 మంది విద్యార్థినిలు పుస్తక ప్రదర్శనను తిలకించి సంతోషం వ్యక్తపరిచారు. విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో అన్ని రకాలైన పుస్తకాలు, రెఫరెన్స్ పుస్తకాలు, మరియు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు' చరిత్ర మరియు సాహిత్యం రంగాలకు రంగాలలో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు కళాశాల గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని పోటీ పరీక్షలు మరియు ఉన్నత విద్యకు సంబంధించిన ఎంట్రెన్స్లలో తాము ర్యాంకులు సాధిస్తున్నామని తెలిపారు. ఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్ శ్యామ్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తమ కళాశాలలో గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజా రామ్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించటం అభినందనీయమని తెలిపారు. కళాశాల గ్రంథాలయ అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజా రామ్ మాట్లాడుతూ, పుస్తక ప్రదర్శన ద్వారా విద్యార్థినులలో చదువుల పై ఆసక్తి మరియు పుస్తకాలపై మక్కువ పెరుగుతుందని తద్వారా ఉన్నత విద్య మరియు పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి తమకు కావలసిన పుస్తకాలను ఎంచుకొని తద్వారా విజయం సాధించగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



**మునుగోడు నవంబర్ 17(మనం న్యూస్)** మునుగోడు మండలంలోని పలివెల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం రోజున బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనం మురళి, గోపిడి రవీందర్ రెడ్డి, మార్త మోహన్ రెడ్డి,మేకల వీరస్వామి,గోసుకొండ స్వామి,బీమనపల్లీ నగేష్, గోసుకొండ భరత్, బిజిలి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఉరిబిండి శంకర్



**మాడుగులపల్లి నవంబర్ 17 ( మనం న్యూస్)** మాడుగులపల్లి మండల పరిధి కుక్కడం గ్రామానికి చెందిన ఊరిబిండి శంకర్ అయ్యప్ప స్వామి ఆంజనేయస్వామి లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి స్వాములు భక్తులు ఆ హరిహర పుత్ర అయ్యప్ప స్వామికి మరియు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదనంతరం స్వాములు తీర్థ ప్రసాదాలు మరియు అన్న ప్రసాదం స్వీకరించారు.

## చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు ప్రత్యేక పూజలు



**చిట్యాల, నవంబర్ 17(మనం న్యూస్ ):** నకిరేకల్ ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని కాంక్షిస్తూ చిట్యాల మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ ఆధ్వర్యంలో వార్డుకు చెందిన నాయకులు కార్యకర్తలు వార్డు కమిటీ సభ్యులు శుక్రవారం ఎల్లమ్మ గుడి వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్యాల గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి నరసింహ, సిలివేరు యాదగిరి, బెల్లి శ్రీను, దగ్గుల సైదులు, కూనూరు శంకర్ గౌడ్, గడమల శంకర్, గంజి శ్రీనివాస్, అమరోజు మధుసూదన్, యశ్వంత్, నరేష్, ఇబ్రహీం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీపీఎంను గెలిపించి, అవినీతి పాలకులకు బుద్ధి చెప్పాలి..!

**– ఎర్రజెండా పేద వర్గాలకు అండ..!**

**– సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ నవంబర్ 17 (మనం న్యూస్) :** ఎన్నికల వేళ నెరవేర్చలేని హామీలను ఇస్తూ అక్రమ మార్గంలో ప్రజలను ఎన్నో ప్రలోభాలకు గురిచేసి అధికారంలోకి వచ్చి అవినీతి చేసిన పాలకులకు బుద్ధి వచ్చేలా నిరంతరం ప్రజా సమస్యలపై కొట్లాడే సీపీఎం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ మిర్యాలగూడ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని మెయిన్ బజార్, సీతారాంపురంతో పాటు దామరచర్ల మండలంలో పర్యటించారు. మైనార్టీ నేతలను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడచిన పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అదే విధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ అభివృద్ధిపై దారం చేసుకుంటున్న ఆ పార్టీ లీడర్లకు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి నెరవేరని హామీలు, ఏకపక్షంగా అమలు చేసిన పథకాలపై తిరుగుబాటు ఎదురవుతుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న తనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని మిర్యాలగూడ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్, అంజద్, శ్రీను నాయక్ తదితరులున్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్సీ దీరావత్ భారతీ రాగ్య నాయక్ రాజీనామా..!

**– టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక..!**



**మిర్యాలగూడ నవంబర్ 17 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం రాళ్ల వాళ్ల వాగు తండాకు చెందిన దివంగత కాంగ్రెస్ ఎమ్మెల్యే రాగ్య నాయక్ సతీమణి మాజీ ఎమ్మెల్సీ దీరావత్ భారతి రాగ్య నాయక్, ఆమె కుమారుడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, దామరచర్ల ఎంపీపీగా కొనసాగుతున్న ధీరావత్ నందిని రవితేజ తో పాటు ఓ సర్పంచ్ తో పాటు మరో ఐదుగురు మాజీ సర్పంచ్ లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అధ్వర్యంలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ జాయినయ్యారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన స్కైలాబ్ నాయక్ 13,981 ఓట్లు సాధించారు. అయితే ఇన్నాళ్లు బీఆర్ఎస్ పార్టీకి అదనపు బలంగా ఉన్నటువంటి గిరిజన నేత, వారి ఫ్యామిలీ కాంగ్రెస్ లో జాయిన్ కావడం చర్చనీయాంశంగా మారింది.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**– శారజిపేట, కొల్లూరు, తూర్పుగూడెం, గోలునుకొండ, గ్రామాల సర్పంచులు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిక**

**– నిరుద్యోగులకు కొలువు లేవు... ఎమ్మెల్యే ఇంట్లో రెండు కొలువులు: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య**

**యాదగిరిగుట్ట,నవంబర్ 17 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో నిరుద్యోగులకు కొలువు లేవని గొంగిడి సునీతకు ఆమె భర్త గొంగిడి మహేందర్ రెడ్డికి కొలువులు ఉన్నాయని నిరుద్యోగులు ఆలోచించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు నియామకాలు చేపడతానని హామీ ఇచ్చిందని యువత నిరుద్యోగులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజాపేట, రఘునాథపురం గ్రామాలలో బీర్ల ఐలయ్యకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళహారతులతో నీరాజనాలు అందించారు, సారాజిపేట కొల్లూరు తూర్పు గూడెం కొలనుకొండ నాలుగు గ్రామాల సర్పంచులు బీఆర్ఎస్ పార్టీని వదిలి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలతో పాటు మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రజల పార్టీ రాబోతుందని అన్నారు. ఈ చేరికలతో బిఅరెస్



పార్టీకి భారీగా షాక్ తగిలింది. అలేరు మండలం,శారజిపేట గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు,కొల్లూరు గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ,తూర్పుగూడెం గ్రామ సర్పంచ్ వంగల శ్రీశైలం,గోలునుకొండ గ్రామ సర్పంచ్ బైరా పాకా లక్ష్మీ రాంద్రయ్య,గోలునుకొండ మాజీ పాల సెంటర్ చైర్మన్ కొలనుపాక సత్యనారాయణ,ఆత్మకూరు మండలం కాప్రాయిపల్లి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున్న అలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏంది

**– రఘునతపురాన్ని మండలంగా ఎందుకు ప్రకటించలేదు: బీర్ల ఐలయ్యకు అడుగడుగునా జననీరాజనం**

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 17 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏంది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, రఘునాథపురం మండలం గా ఎందుకు ప్రకటించలేదని ప్రజలు ప్రశ్నిస్తే వారిపైన దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలంలోని రఘునాథ పురం, చల్లురు , బేగంపేట, రేణిగుంట, నర్సాపురం, రాజపేట,నమిలే,బసంతపురం,కాల్వపల్లి,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం నిర్వహించారు. రఘునాథపురం గ్రామం లో ప్రారంభమైన పాదయాత్ర జన జాతర మధ్య కొనసాగింది. బీర్ల ఐలయ్యకు ప్రతి గ్రామంలో అడుగు అడుగున ప్రజలు జననీరాజనాలు పలికారు. భారీ ర్యాలీ నిర్వహించి. రఘునాథపురం



గ్రామంలో మహిళలతో కలసి కోలాటం ఆడారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా అలేరు నియోజకవర్గం నుండి భారీగా చేరికలు జరిగాయి,ఈ చేరికలతో బిఅరెస్ పార్టీ కి కాంగ్రెస్ పార్టీ భారీ షాక్ ఇస్తుంది. అలేరు మండలం,శారజిపేట గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు,కొల్లూరు గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ,తూర్పుగూడెం గ్రామ సర్పంచ్ వంగల శ్రీశైలం,గోలునుకొండ గ్రామ సర్పంచ్ బైరా పాకా లక్ష్మీ రాంద్రయ్య,గోలునుకొండ మాజీ పాల సెంటర్ చైర్మన్ కొలనుపాక సత్యనారాయణ,ఆత్మకూరు మండలం కాప్రాయిపల్లి గ్రామ సర్పంచ్,వరలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,ఆలేరు 8వార్డు అధ్యక్షురా లు ఏలూరి బాను అత్మరాములు తో పాటు పెద్ద ఎత్తున్న ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. రఘునాథపురం గ్రామాన్ని మండలంగా చేస్తానని,పద్మశాలీలకు ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తామన్నారు. రాజపేట మండలంలో పారే కాలువలకు హైలెవల్ బ్రిడ్జిలను నిర్మాణమ్ చేస్తామన్నారు. ఈ మండలంలో గుంతలమైన రోడ్లను వేస్తమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు,500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, రైతు భరోసా,పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు,వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్,ఇస్తామని. ఇలా గృహజ్యోతి,ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం,చేయుత,పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కానుగు బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేముల వీరేశం ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చిట్యాల, నవంబర్ 17(మనం న్యూస్):** నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శాసనసభ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా హజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీలోకి రావడం ప్రధాన కారణం రాజన్న. కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఈ జిల్లాలో ఆదుకునే గుణం ఉంది. కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాట్లాడడానికి కెటిఆర్ కు అర్హత లేదు. ఈ రాష్టంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్క లబ్దిదారులకు అందిస్తాం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు గెలువబోతున్నము అని. నవంబర్ 30 నాడు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా మనవి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మోసం చేశాడు ఈ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి. అన్నం పెట్టే తల్లికి సున్నం పెట్టాడు ఈ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి. నేను కాంగ్రెస్‌లో



రాకముందే వీరేశంకి టిక్కెట్ ఇప్పించా వీరేశంకి నకిరేకల్‌లో టిక్కెట్ డిక్లేర్ అయిన రోజే గెలుపు కాయం అయింది. కెటిఆర్ నీకు దమ్ముంటే బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించు. ట్రక్ గుర్తు రావడం వల్లనే ఇక్కడ ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి 2018లో గెలవడం జరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 మందిని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీ గేట్ కూడ తాకనీయాను. నేను ఒక్కరికి సహాయం చేసే మనిషి వీరేశం లేకపోతే జగదీష్ రెడ్డి ఏక్కడ ఉండు. వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీకి సూర్యపేట, తుంగతుర్తి లో మరింత బలం వచ్చింది. కెసిఆర్‌ను గద్దె దింపాలి.. వారి ఆహకరం పోవాలి. వీరేశం కి పెద్ద ఎత్తున మైజారిటి ఇవ్వండి. సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్కరికి తెలియజేయండి అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.

9 మనం
Follow :
@Manam news
శనివారం నల్లగొండ
18/11 / 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

# కష్టపడే నేతలకు కాంగ్రెస్ పార్టీలో న్యాయం దక్కదు..!

**– మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్ ఇస్తమని మోసం చేసింది..!**

**– కేసీఆర్, కేటీఆర్ లతో ఎంతో సన్నిహితముంది..!**

**–ఈ నెల 18న బీఆర్ఎస్ లో చేరిక..!**

**–మిర్యాలగూడ లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం..!**

**–అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి**



**మిర్యాలగూడ నవంబర్ 17 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే నేతలకు న్యాయం దక్కదు. పైరవీకారులకు, డబ్బులు ఇచ్చే వారికే టికెట్లు ఇస్తారని 2018, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇస్తామని నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చేందుకు అంతకు ముందు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బీసీ నేత కృష్ణయ్య కు మద్దతుగా నియోజకవర్గంలో పనిచేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ, పార్టీ పటిష్టకు కృషి చేసిన తన లాంటి వారినే అన్ని రకాలుగా ముంచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో నాటి ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్ ను మిర్యాలగూడ ప్రాంతంలో ఎంతో బలోపేతం చేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తనకు అనుచరులు ఉన్నారని, వీరికి కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎటువంటి న్యాయం చేయలేక ఆవేదనతో ఉన్నట్లు తెలిపారు. కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ కేటీఆర్ లతో సంబంధాలు ఉన్నాయని వారి సమక్షంలోనే వారి ఆహ్వానం మేరకు ఈనెల 18న బీఆర్ఎస్ లోకి చేరుతున్నట్లు చెప్పారు. మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న నల్లమోతు భాస్కర రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. అయితే 2009 పీఆర్పీ నుంచి 2014 లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన అమరేందర్ రెడ్డి నాడు కొద్ది ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరుతుండటం బీఆర్ఎస్ పార్టీకి అదనపు బలంగా మారనుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది.

# మిర్యాలగూడ అభివృద్దే లక్ష్యం..!

**–బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు**

**మిర్యాలగూడ నవంబర్ 17 (మనం న్యూస్) :** ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పాలన పగ్గాలు చేపట్టిన సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు మేలు జరిగిందని, బిఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలంలోని ముల్కపట్నం, మంగాపురం, సల్కునూరు, ఇతర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం లో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవ ర్గంలో సాగు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుం డా పండించిన వరి పంట మొత్తం కొనుగోలు చేపించడం సహా వేలకోట్ల ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. మిర్యాలగూడను మరింత డెవలప్ చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్న తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అదేవిధంగా దామరచర్ల, మిర్యాలగూడ మండల పరిధిలోని మిట్టే తండా, సారె గూడెం, వాటర్ ట్యాంక్ తండ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సామ్య నాయక్, రామచంద్ నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిపిఎంతో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ లో చేరగా వీరిని ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కరరావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో



జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, ఎంపీపీ బాలాజీ నాయక్, నాయకులు కరుణాకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, రవీనా, సైదులు, రాజు, సేవ్య నాయక్ తదితరులు ఉన్నారు.

## కారు... ప్రచార జోరు

**– పైళ్ళ గెలుపు కాంక్షిస్తూ చింతల ప్రచారం...**



**భువనగిరి, నవంబర్ 17 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ భువనగిరి పట్టణ కేంద్రంలోని వాణిజ్య సముదాయాలలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరొకసారి శేఖర్ రెడ్డికి అవకాశం ఇచ్చి దీవిస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తారని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ కొలుపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, అజీముద్దీన్, జంగయ్య, చెన్న మహేష్, గాదె శ్రీనివాస్, మహేష్ వెంకట్ నాయక్, ఇక్బాల్ చౌదరి, రచమల్ల రమేష్, కుత్తాడి సురేష్, వల్లపు విజయ్, దండ బోయిన బాలరాజు, గూదే శ్రీశైలం, గాజుల నవీన్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో భూదాన్ పోచంపల్లి మండలం రామలింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మరియు బిజెపి పార్టీ నుండి 50 మంది యువకులు ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మరియు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## కెసిఆర్ అంటే నమ్మకం

**– డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట, నవంబర్ 17 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని దేశం చూపు తెలంగాణ వైపే ఉన్నదని తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అంటే నమ్మకం భరోసా అని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట లోని గొంగిడి నిలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తుర్కపల్లి మండలం నుండి 50 మంది, కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ బానోతు ప్రతిభ రమేష్, మోతీరామ్ తండా సర్పంచు బానోతు బిచ్చు నాయక్, తుర్కపల్లి వార్డ్ మెంబర్ ఆకుల సతీష్,సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, రాజపేట మండలం కుర్రారం గ్రామం నుండి 100 మంది ముదిరాజ్ సంఘం నాయకులు చేరారు ఆలేరు మండలం పటేల్ గూడెం నుండి వంద మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు బొమ్మలరామారం మండలం కేకే తండా నుండి 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలిట్ల యాదగిరి పిట్ల యాదమ్మ గడ్డం అమరేందర్ గడ్డం ముకుంద తేజావత్ దివ్య నాయక్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలేరులో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి బిజెపిలోకి వలసలు

**చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో చేరిక**



**మునుగోడు నవంబర్ 17( మనం న్యూస్)** మునుగోడు మండలంలోని గుండ్లోరి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ పల్లెబోయిన యాదయ్య బిజెపి పార్టీలో చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో జాయిన్ అయ్యారు వారికి కండువలు కప్పి సాధార%శీ%గా ఆహ్వానించారు. మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి పార్టీలో చేరిన వారు. గ్రామ శాఖ బొల్లం సత్యనారాయణ పల్లెబోయిన అశోకు, కొంపల్లి జిడిమడ్ల సైదులు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు సురిగి నరసింహ గౌడ్, సర్పంచులు ఒంటపాక జగన్, నందిపాటి రమేష్, బోమ్మగోని అనిల్ గౌడ్, మ్నెగుదాల శంభు గౌడ్, బోమ్మకంటి నరసింహ, వడ్డపల్లి శంకర్, వార్డు మెంబర్ సురిగి రమేష్, నజీర్ బాబా, సంకు యదగిరి, మహేష్, చీకటిమామిడి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, %ఒ% బండారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మండల పూజా మహోత్సవం



**భువనగిరి, నవంబర్ 17(మనం న్యూస్):** శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్లో డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి, తిరుపతి వాస్తవ్యులు వారి కుమారులు వెంకటేశ్వర శర్మ ప్రధాన తాంత్రి వర్యుల ఆశీస్సులతో మరియు ఆలయ నిత్య అర్చకులు నరేందర్ శర్మ పర్యవేక్షణలో ఆలయ ఫౌండర్ మాజీ చైర్మన్ అయిత రాములు ఆధ్వర్యంలో శుక్రవారం 18వ మండల పూజ మహోత్సవం భాగంలో రెండవ రోజు ఉదయం గణపతి హెూమం ఉదయాస్తమాన పూజలు నవాభిషేకాలు, ధ్వజ కోడి, సహస్ర లింగార్చన ,నర్మద నదిలో ఉండే అతి విలువైన సాలగ్రహ లింగాలతో నిర్వహించుకోవడం జరిగింది. పడిపూజ దాతగా ప్రముఖ న్యాయవాది నరేంద్ర ప్రసాద్ పడిపూజ నిర్వహించుకోవడం జరిగింది. సుమారుగా 60 మంది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింత రవీంద్ర, ఎర్రం రాజశేఖర్, చామ రవి, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, అయ్యప్ప సేవకుడు కోడిత్యాల నాగరాజు, ఉపేష్ చారి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న జర్నలిస్టులపై విచారణ వాయిదా

**నల్గొండ నవంబర్ 17 (మనం న్యూస్)**నల్లగొండ జిల్లా కేంద్రంలో 59 జిఓ నియమాలను పూర్తిగా ఉల్లఘించి ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కొందరు జర్నలిస్టులపై శాఖాపరమైన విచారణ అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. అక్రమ రిజిస్ట్రేషన్ లపై నోటీసులు జారీ చేసిన రెవెన్యూ అధికారులు శుక్రవారం విచారణ కు హాజరు కావాలని సూచించారు. దీంతో నోటీసులు అందుకున్న జర్నలిస్టులు హాజరు కాగా విచారణ అధికారిగా ఉన్న జేసీ శ్రీనివాస్ ఎన్నికల విధుల్లో భాగంగా హైదరాబాదులో ఉన్నందున అనువార్య కారణాలవల్ల విచారణను వాయిదా వేశారు. విచారణకు హాజరైన జర్నలిస్టులతో రెవెన్యూ కార్యాలయ అధికారులు సంతకాలు తీసుకొని మలిదఫా జారీ చేసే నోటీసుల ద్వారా విచారణ హాజరు కావాలని సూచించి పంపించారు.గత కొంత కాలంగా నల్లగొండ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పలు వేదికల ద్వారా ఫిర్యాదులు వెళ్ళిన నేపథ్యంలో అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసే చర్యల్లో భాగంగానే ఈ విచారణకు జర్నలిస్టులను పిలిపించిన విషయం తెలిసిందే. అయితే నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ఎన్నికల విధులపై హైదరాబాద్ కు వెళ్లడంతో ఈరోజు జరగాల్సిన విచారణ వాయిదా పడిందని సంబంధిత అధికారులు తెలియజేశారు. కాగా వివాదాస్పదమైన జర్నలిస్టుల అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో విచారణ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా కలెక్టరేట్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. తదుపరి విచారణ తేదీ ఉన్నతాధికారులు నిర్ణయించిన తర్వాత తెలియజేస్తామని అది కూడా అతి త్వరలో ఉంటుందని అధికారులు తెలిపారు.